పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు చేయాలి

- జిల్లా విద్యాధికారి రాము
- జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల సందర్శన

కథలాపూర్: మోడల్ స్కూల్‌లో వసతుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా విద్యాధికారి రాము

జగిత్యాల టౌన్/కథలాపూర్/ఇబ్రహీంపట్నం, మార్చి 1: పదో తరగతి పరీక్ష కేంద్రాలు కేటాయించిన పాఠశాలల్లో ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి రాము విద్యాశాఖ అధికారులకు సూచించారు. కథలాపూర్ మండలం గంభీర్‌పూర్, అంబారిపేట, కథలాపూర్, ఇబ్రహీంపట్నం మండలం గోదూర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలు, ఇబ్రహీంపట్నంలోని టీజీఎంఎస్, కథలాపూర్ మోడల్ స్కూల్‌కు పరీక్ష కేంద్రాలు కేటాయించగా శనివారం ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ, ప్రతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించాలని ఆదేశించారు. సీసీ కెమెరాలను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంఈవోలు శ్రీనివాస్, మధు, కథలాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్‌లో నూతన బ్రేకర్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌ఈ సాలియా నాయక్

జిల్లా వ్యాప్తంగా వీసీబీల ఏర్పాటు

మల్లాపూర్, మార్చి 1: జిల్లా వ్యాప్తంగా ఉన్న సబ్‌స్టేషన్లలో రూ. 4.25 కోట్లతో 65 వీసీబీలను నూతనంగా ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ ఎస్‌ఈ సాలియా నాయక్ తెలిపారు. చిట్టాపూర్ గ్రామంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వీసీబీ బ్రేకర్లను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌ఈ సాలియా నాయక్ మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ఇచ్చేందుకు వీసీబీలను ఏర్పాటు చేస్తున్నామని, ఇప్పటికే 15 కేంద్రాల్లో ఏర్పాటు చేయగా ఏప్రిల్ 15లోగా వందశాతం పనులు పూర్తి చేసి సేవలను అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఈలు గంగారం, రవీందర్, ఏడీఈ మనోహర్, ఏఈలు సంతోష్, అజయ్, సిబ్బంది సురేశ్, శంకర్, శ్రీనివాస్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

జగిత్యాల, మార్చి 1: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏబీహెచ్‌ఏ పథకం కార్డుల కోసం సీనియర్ సిటిజన్లు పడిగాపులు కాస్తున్నారని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన 'సీనియర్ సిటిజన్లకు ఆరోగ్య సలహాలు' పుస్తకాన్ని శనివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాశ్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పీసీ హన్మంతు రెడ్డి, ఎండీ యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు అశోక్ రావు, సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్, రాజ్ గోపాల్ చారి, కరుణ, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి, మల్యాల డివిజన్ల అధ్యక్షులు రాజేశ్వర్, పబ్బా శివానందం, బుచ్చిరెడ్డి, గంగాధర్, దేవారెడ్డి, దేవేందర్ రావు, నారాయణ, సంజీవ రావు, గౌరీశంకర్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON BLE JUNIOR CIVIL JUDGE AT KORUTLA
O.S.NO. 137 OF 2021
Between:
Rudra Sridhar ....Plaintiff
AND
Basa Rajagangaram ...Defendant
To
Basa Rajagangaram, S/o. Raja Lingam, Age: 51 yrs, Occ: Private Chit business and Business, R/o. H.No: 1-4-223, Govindagiri Nagar, Korutla proper, presently residing at H.No: 8-6-113/3, Kothirampur, Karimnagar dist.
Whereas the above named Plaintiff have fled the above Suit seeking the relief of Recovery of Money. That the suit summons were sent to you is un-served and returned. You are hereby summoned to appear before the above Said Court in person or by an Advocate on 04-03-2025 at 10.30 am to answer all material questions relating to the above suit.
Take notice that you the Defendant named above should appear either in person or through your counsel on 04-03-2025 before the above said Hon'ble Junior Civil Judge Court at Korutla, at 10-30 am, failing which the matter will be decided as per law.
//BY THE ORDER OF THE COURT//
SD/- BHIMANATHI RAGHU
Advocate for the Plaintiff
Korutla. Cell: 9866669500

నమస్తే తెలంగాణ
CLASSIFIED
CHANGE OF NAME
★ Nalla Lavanya W/o. Nalla Mahendar (Old Name) H.No. 2-23, V/o.Ramraopally Sanugula Chandurthi Mandal Rajanna Sircilla Dist. Have Changed My name as NALLA GOUTHAMI W/o. NALLA MAHENDAR (New Name)
NTK-00000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘం నాయకులు

'చలో ఢిల్లీ' జయప్రదం చేయాలి

మెట్‌పల్లి, మార్చి 1: ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఈ నెల 28న తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మెట్‌పల్లిలో శనివారం పేయింటర్స్ సంఘ సభ్యులతో కలిసి ఏఐటీయూసీ నాయకులు చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. కార్మిక సంక్షేమ చట్టాలు దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉండాలని, అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం సవరణలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రాంబాబు, నాయకులు ఉస్మాన్, పేయింటర్స్ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏశవేని గణేశ్, నాయకులు శ్రావణ్, బట్టు ముత్తయ్య, గడ్డం రమేశ్, నర్సాగౌడ్, జనగం రమేశ్, ఎండీ హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరులకు నివాళి

పెగడపల్లి: మండల కేంద్రంలో మాదిగ అమరవీరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

జగిత్యాల రూరల్/పెగడపల్లి/కొడిమ్యాల, మార్చి 1: జిల్లా కేంద్రంతో పాటు పెగడపల్లి, కొడిమ్యాలలో శనివారం ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమర వీరుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు దూమాల గంగారం, సురుగు శ్రీనివాస్, బెజ్జెంకి సతీశ్, మొకినపెల్లి సతీశ్, బోనగిరి కిషన్, దూమాల రాజ్‌కుమార్, బిరుదుల శ్రీనివాస్, రమేశ్, సంకెపు ముత్యం, కాంతక్క, బొల్లారం దివాకర్, నక్క గంగారాం, దాసరి సతీశ్, బాపురపు గంగన్న, నలువాల లక్ష్మణ్, నర్సయ్య, గంగారం, మోహన్, అంజి, రాజమ్మ, లక్ష్మి, అంజయ్య, మహేందర్, బాబు, గంగాధర్, స్వామి, తిరుపతి, అంజయ్య, శంకర్, రాజయ్య, భూమయ్య, బాబు, లక్ష్మణ్, కృష్ణ, రాకేశ్, బండారి నరేశ్, సురుగు శ్రీనివాస్, పర్లపల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

సారంగాపూర్, మార్చి 1: రేచపల్లి శివారులోని గండి వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని దాతల సహకారంతో పునర్ నిర్మిస్తున్నారు. కాగా, శనివారం మహరాజ్ యూత్ సభ్యులు రూ. 10,116, పడాల పడాల సురేశ్ రూ. 25,116, సందుపట్ల రాజు రూ. 10,001 అందజేశారు. ఆలయ అభివృద్ధికి విరాళం అందజేసిన దాతలను గ్రామస్తులు, యువకులు అభినందించారు.

ప్రధానోపాధ్యాయుడికి అభినందన

సారంగాపూర్, మార్చి 1: రాష్ట్ర స్థాయి సైన్స్ సెమినార్‌కు బీర్‌పూర్ ప్రాథమిక పాఠశాల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుడు జూపాక సుదర్శన్ ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో ఎస్‌సీఈఆర్‌టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ సైన్స్‌డే, సైన్స్ సెమినార్‌లో సైన్స్ ఇన్ అవర్ వరల్డ్ థీమ్‌లో సబ్ థీమ్ అయిన గుడ్ ఎడ్యుకేషన్–గుడ్ ఫుడ్ ఫర్ స్టూడెంట్స్ రోల్ ఆఫ్ ద టీచర్ టైటిల్ ఆఫ్ ద టాపిక్‌ను ప్రధానోపాధ్యాయుడు జూపాక సుదర్శన్ సమర్పించారు. కాగా, హైదరాబాద్‌లో శనివారం సీవీ రామన్ జయంతి సందర్భగా నిర్వహించిన సైన్స్ సెమినార్‌లో సుదర్శన్‌కు ప్రశంసా పత్రం అందజేశారు. సుదర్శన్‌ను పలువురు అభినందించారు.

పెగడపల్లి-మద్దులపల్లి బీటీ రోడ్డు పనులు ప్రారంభం

పెగడపల్లి, మార్చి 1: పెగడపల్లి నుంచి మద్దులపల్లి వరకు బీటీ రోడ్డు పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ పెగడపల్లి నుంచి మల్యాల వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి గానూ సీఆర్ఆర్ నిధుల్లోంచి రూ.20 కోట్లు మంజూరు చేసి, పనులు ప్రారంభించారు. ఆ నిధులతో కాంట్రాక్టర్ పనులు ప్రారంభించాడు. కొంత మేర పనులు చేపట్టాక, నిధుల లేమితో పనులు నిలిచిపోయాయి. కాగా, పనులు శనివారం ప్రారంభం కావడంతో వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే జగిత్యాల జిల్లా కేంద్రానికి వెళ్లేందుకు రవాణా సౌకర్యం మెరుగవుతుంది.

దివ్యాంగుల యూడీఐడీ కార్డుల జారీలో
మార్గదర్శకాలు విధిగా పాటించాలి

- సెర్ప్ సీఈవో దివ్యాదేవరాజన్

జగిత్యాల, మార్చి 1: సదరం సర్టిఫికెట్లకు బదులుగా దివ్యాంగుల శాశ్వత గుర్తింపు కోసం జారీ చేస్తున్న యూనిక్ డిసెబులిటీ ఐడెంటిటీ కార్డుల మంజూరులో అధికారులు మార్గదర్శకాలు విధిగా పాటించాలని, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి దివ్యాదేవరాజన్ స్పష్టం చేశారు. యూడీఐడీ కార్డుల జారీ, సోలార్ పవర్ ప్లాంట్లపై కలెక్టర్ సత్యప్రసాద్‌తో ఆమె శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాదేవరాజన్ మాట్లాడుతూ, వైద్యులు ధ్రువీకరించిన వైకల్యశాతంతో కూడిన సదరం సర్టిఫికెట్‌ను యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేయాలని, వారి ఇతర వివరాలు కూడా సంపూర్ణంగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఐడీకార్డు స్పీడ్ పోస్టు ద్వారా నేరుగా వారి ఇంటికే చేరుతుందన్నారు. యూడీఐడీ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని, సదరం ధ్రువీకరణపత్రం ఉన్నవారికి డీఆర్డీఏ ద్వారా యూడీఐడీ జనరేట్ చేయనున్నట్లు వెల్లడించారు. గతనెలాఖరు వరకు జారీచేసిన సదరం సర్టిఫికెట్లతో చేయూత పెన్షన్, ఇతర సదుపాయాలు మన రాష్ట్రంలోని దివ్యాంగులు పొందవచ్చని, ఇతర రాష్ట్రాల్లో ఏవేని సౌకర్యాలు పొందాలంటే యూడీఐడీ కార్డు తప్పనిసరి అని తెలిపారు. మార్చి 1 నుంచి వీటిని జారీ చేస్తున్నట్లు చెప్పారు. ఇకముందు వీటి ద్వారానే పెన్షన్, ఇతర సౌకర్యాలు పొందాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న మీసేవ కేంద్రాల నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు, వీవోఏలు, సీసీలు, ఎంపీడీవోలు, ఏడీఎంలకు యూడీఐడీ దరఖాస్తుల నమోదుపై అవగాహన శిక్షణ అందించాలన్నారు. యూడీఐడీ కార్డుకు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి హాస్పిటల్‌లో స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని, నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన అనంతరం కార్డు జనరేట్ చేయాలన్నారు. పీఎం కుసుం పథకం కింద సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాల్లో స్థలాలు గుర్తించినట్లు, ఆయాచోట్ల విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు అవసరమైన డీపీఆర్‌లు తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో రఘువరుణ్, ఆర్ఎంవో సుమన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘన వ్యర్థాల శుద్ధీకరణపై అవగాహన

ఘన వ్యర్థాల నిర్వహణపై కమిషనర్లకు వివరిస్తున్న హేమలత

కోరుట్ల, మార్చి 1: సమీకృత ఘన వ్యర్థాల నిర్వహణకు మున్సిపాలిటీలు దీర్ఘకాలిక వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకు వెళ్లాలని రాష్ట్ర కంపోస్టింగ్ డెవలప్‌మెంట్ అధికారి హేమలత సూచించారు. కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవి ఆదేశాల మేరకు పట్టణంలోని కల్లూరు రోడ్డు డ్రై రీసోర్స్ కలెక్షన్ సెంటర్ (డీఆర్‌సీసీ)ను శనివారం ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన మున్సిపల్ కమిషనర్లకు సమగ్ర ఘన వ్యర్థాల శుద్ధీకరణ, సేకరణ, రీసైక్లింగ్ విధానంపై అవగాహన కల్పించారు. మున్సిపాలిటీల్లో సమగ్రమైన విధానం ద్వారా ఘన వ్యర్థాల సేకరణకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించి, తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి అందించేలా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో కోరుట్ల, మెట్‌పల్లి, జగిత్యాల, ధర్మపురి, రాయికల్, రాజన్న సిరిసిల్ల, ఖానాపూర్, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు బట్టు తిరుపతి, చిరంజీవి, శ్రీనివాస్, మనోహర్, సమ్మయ్య, జాదవ్ కృష్ణ, అన్వేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

కోరుట్ల, మార్చి 1: పదో తరగతి విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల విద్యాధికారి గంగుల నరేశం సూచించారు. పట్టణంలోని మానవ వనరుల కేంద్రంలో శనివారం ప్రభుత్వ, ప్రైవేట్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూర్బాల ప్రధానోపాధ్యాయులకు అపర్, యూ డైస్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, మండలంలోని విద్యార్థుల వివరాలను యూ డైస్ ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, అపర్ సంఖ్య జనరేట్‌ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఆనందరావు, శ్రీనివాస్, కృష్ణమోహన్, భూమయ్య, నోడల్ అధికారి రాజేంద్రప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

వైజ్ఞానిక ప్రదర్శన

కోరుట్ల, మార్చి 1: పట్టణంలోని గౌతమ్ మోడల్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథులుగా ఎంఈవో నరేశం, ప్రముఖ వైద్యురాలు స్వీతి అనూప్ హాజరై విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను పరిశీలించారు. ఆవిష్కరణల పనితీరు గురించి తెలుసుకుని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

వెల్గటూర్, మార్చి 1: గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే నేరాలను అదుపు చేయవచ్చని ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి పేర్కొన్నారు. ఎండపల్లి మండలం కొత్తపేటలో మార్కండేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో 4 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు 100 మంది పోలీసులతో సమానంగా పని చేస్తాయని తెలిపారు. అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఉమాసాగర్, నాయకుడు జీరెడ్డి మహేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన వీడ్కోలు హంగామా

కొడిమ్యాల, మార్చి 1: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రథమ సంవత్సరం విద్యార్థులు శనివారం వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇంటర్ విద్యాధికారి నారాయణ మాట్లాడుతూ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో రమేశ్‌బాబు, వెంకటేశ్వర్లు, ఎస్ఐ సందీప్, ప్రిన్సిపాల్ వేణు, తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల పంపిణీ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొడిమ్యాల, మార్చి 1: మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్లను పార్టీ నాయకులు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ప్రజలు తిరిగి బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పులి వెంకటేశంగౌడ్, నాయకులు కొత్తూరి స్వామి, అంకం రాజేశం, కాయిత రాజు, రాచకొండ చంద్రమోహన్, శ్రీనివాస్, ఆనందం, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక డంపు స్వాధీనం

కొడిమ్యాల, మార్చి 1: మండలంలోని గౌరాపూర్ గ్రామంలో ఇసుక డంపును శనివారం రెవెన్యూ, పోలీస్, మైనింగ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో కొందరు అక్రమంగా వాగుల నుంచి ఇసుక తరలించి డంపు చేసినట్లు అందిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టి 16 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. అలాగే, శనివారం తెల్లవారుజామున మండల కేంద్రంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కరుణాకర్, పోలీసులు పాల్గొన్నారు.

రాష్ట్ర సర్కారు వైఫల్యంతోనే యూరియా కొరత

జగిత్యాల రూరల్, మార్చి 1: రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యంతోనే యూరియా కొరత ఏర్పడిందని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నలువాల తిరుపతి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం బీజేపీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నలువాల తిరుపతి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

నీటి వృథాకు అడ్డుకట్ట

మెట్‌పల్లి రూరల్, మార్చి 1: మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ పెద్దచెరువు సమీపంలో ట్యాప్ లేక నల్లా నీరు నిరంతరం మురుగు కాలువలో కలుస్తున్నది. కాగా, గతనెల 20న 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'మంచినీరు.. మురుగు కాలువ పాలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు నల్లాకు ట్యాప్ బిగించి తాగునీటి వృథాను అరికట్టారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

మెట్‌పల్లి రూరల్, మార్చి 1: మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ బాలుర గురుకుల పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పూర్వ విద్యార్థులు శనివారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. అలాగే, గత విద్యా సంవత్సరం పదో తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి జేబ్స్‌కు రూ. 10 వేల నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలందిస్తామన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ప్రిన్సిపాల్ మాధవీలత, పూర్వ విద్యార్థులు రమణ, పరశురాములు, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, డా. రవికాంత్, రఘోత్తంరెడ్డి, ఉపేందర్ పాల్గొన్నారు.

విద్యార్థుల విజ్ఞాన యాత్ర

కోరుట్ల, మార్చి 1: పట్టణంలోని ఎస్సారెస్పీ క్యాంపు గడి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహార యాత్రకు తరలి వెళ్లారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, జల విద్యుత్ కేంద్రం, ఆర్మూర్ సిద్దులగుట్ట క్షేత్రం, పొల్గుట్ట రాములు మహారాజ్ క్షేత్రం, బాసర ఆలయం, అలీ సాగర్, జానకంపేట, సారంగాపూర్ టెంపుల్, నిజామాబాద్ ఖిల్లాను సందర్శించి, అక్కడి విశేషాలను తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయులు పూర్ణచందర్, సురేందర్, ధనలక్ష్మి, సుమలత పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

కొడిమ్యాల, మార్చి 1: మండలంలోని తుర్కాశీనగర్ గ్రామంలో శనివారం తుర్కకాశీ సంక్షేమ సంఘం గ్రామ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా షేక్ చాంద్ పాషా, ఉపాధ్యక్షుడిగా సయ్యద్ హైదర్, ప్రధాన కార్యదర్శిగా షేక్ ఇమామ్, సంయుక్త కార్యదర్శిగా సయ్యద్ కరీం, కోశాధికారిగా సయ్యద్ అబ్దుల్, మెంబర్‌గా సయ్యద్ మొలాన్ ఎన్నికయ్యారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆట పాటలతో విద్య

పెగడపల్లి, మార్చి 1: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పోషకాహారం అందించడంతో పాటు ఆటపాటలతో కూడిన విద్యనందిస్తున్నట్లు ఐసీడీఎస్ మల్యాల సీడీపీవో వీరలక్ష్మి పేర్కొన్నారు. పెగడపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రం–5లో శనివారం నిర్వహించిన టీచర్ల సెక్టార్ సమావేశంలో ఆమె మాట్లాడారు. 3 నుంచి ఐదేళ్లలోపు చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చేలా టీచర్లు చూడాలన్నారు. కేంద్రాల్లో చిన్నారులకు ఆహ్లాదకర వాతావరణంలో ఆటపాటలతో కూడిన విద్యతో పాటు పోషకాహారం అందించాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సూపర్‌వైజర్ మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తడి, పొడి చెత్త వేరు చేయాలి

తడి, పొడి చెత్త వేరు చేసే విధానంపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్‌పల్లి టౌన్, మార్చి 1: ప్రజలు తడి, పొడి చెత్త వేరు చేయాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ సూచించారు. పట్టణంలోని 11వ వార్డులో శనివారం ఆయన తడి, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఎన్వీరాన్‌మెంట్ ఇంజినీర్ విష్ణు, అశోక్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కోరుట్ల రూరల్, మార్చి 1: మండలంలోని ఐలాపూర్ గ్రామంలో ఇద్దరు అనాథ యువతులకు శనివారం సిద్ధి వినాయక ట్రస్ట్ సభ్యులు రూ.5వేలు అందజేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు గడప శంకర్, సభ్యులను గ్రామస్తులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు అభినందించారు.

జిల్లా విద్యాధికారికి వినతి

జగిత్యాల టౌన్, మార్చి 1: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా విద్యాధికారి రామును టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు మిర్యాల నాగేందర్‌రెడ్డి, కార్యదర్శి అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందించారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన సీనియర్ అసిస్టెంట్ వేణుగోపాల్‌రెడ్డికి సంబంధించిన పెన్షన్ ప్రయోజనాలు వీలైనంత త్వరగా ఇప్పించాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో నాయకులు రాజేశం, సుగుణాకర్, మధుకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

జగిత్యాల టవర్ సర్కిల్, మార్చి 1: జిల్లా కేంద్రంలోని అన్నపూర్ణ చౌరస్తాలో నివాసం ఉంటున్న నిరుపేద చౌటుపెల్లి సత్యనారాయణ శనివారం మృతి చెందాడు. కాగా, శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి ఆధ్వర్యంలో దహన సంస్కారాలకు రూ. 5వేల నగదుతో పాటు నిత్యావసర సరుకులు, 25 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గంగమల్లు, శ్రీ భక్త మార్కండేయ యువజన స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు అలిశెట్టి ఈశ్వరయ్య, చిలుకమారి శ్రీనివాస్, అలిశెట్టి మదన్, వేముల శంకర్, జోగ మల్లేశం, బోగ రాజేశం, కుంటాల గిరి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినుల క్షేత్ర పర్యటన

జగిత్యాల టౌన్, మార్చి 1: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు పొలాస గ్రామంలో పౌలస్త్య బ్రహ్మేశ్వర ఆలయాన్ని సందర్శించారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ కళాశాలలోని ఎంటమాలజీ విభాగాన్ని సందర్శించి, పంటలకు మేలు చేసే మిత్ర పురుగులు, హాని కలిగించే పురుగుల గురించి వివరాలను శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు నీరజ, లక్ష్మణ్, డాక్టర్ ప్రమోద్‌కుమార్, డాక్టర్ శ్రీలత, ఎస్ మల్లిఖార్జున్, సునీత, వెంకటసాయి పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

సారంగాపూర్, మార్చి 1: బీర్‌పూర్ మండలం మంగెళ గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ (42) శుక్రవారం గడ్డి మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసుకోగా, చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీనివాస్ మద్యానికి బానిసై ప్రతి రోజూ తాగేవాడు. ఈ క్రమంలో శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి గడ్డి మందు తాగి వచ్చాడు. నేను గడ్డి మందు తాగానని చెబుతూ కింద పడిపోయాడు. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం జగిత్యాల దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందినట్లు పేర్కొన్నారు. శ్రీనివాస్ భార్య గుర్రం లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రవీందర్ తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మేడిపల్లి, మార్చి 1: భీమారం మండల కేంద్రానికి చెందిన కోల్ల పాక భీమక్క ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబసభ్యులను శనివారం టీపీసీసీ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ తేలు నరేశ్, నాయకులు పల్లి భీమయ్య, ముంజ కిషన్, బక్కూరి నరేశ్, కోటగిరి పతిగౌడ్, చెక్కపెల్లి సంజీవ్, పెద్దిరెడ్డి స్వామిరెడ్డి, బొమ్మెన ప్రశాంత్, శంకర్ తదితరులున్నారు.

రంజాన్‌కు ఏర్పాట్లు చేయాలని వినతి

మల్లాపూర్, మార్చి 1: రంజాన్ సందర్భంగా గ్రామాల్లోని మసీదుల వద్ద ఏర్పాట్లు చేయాలని మండల ముస్లిం, మైనార్టీ కమిటీ నాయకులు శనివారం ఎంపీడీవో శశికుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మసీదుల పరిసరాలను శుభ్రం చేయించి, నీటి వసతి, ఇతర ఏర్పాట్లు చేయాలని కోరారు. సంఘం మండలాధ్యక్షుడు రజాక్, ఉపాధ్యక్షుడు బషీర్, కోశాధికారి ఎండీ బాబా, సభ్యులు మహబూబ్, రహీం, తదితరులున్నారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

సారంగాపూర్, మార్చి 1: ఈనెల 8న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జగిత్యాల రూరల్ సీఐ కృష్ణారెడ్డి, బీర్‌పూర్, సారంగాపూర్ ఎస్ఐలు కుమారస్వామి, దత్తాద్రి శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. లోక్ అదాలత్‌ను సారంగాపూర్, బీర్‌పూర్ మండలాల కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

నూతన కమిటీ సభ్యులకు సత్కారం

మెట్‌పల్లి, మార్చి 1: మెట్‌పల్లి గీత కార్మిక సహకార సంఘ అధ్యక్షుడు పూదరి సుధాకర్‌గౌడ్, ఉపాధ్యక్షుడు చెర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్‌ను శనివారం వేంపేట గ్రామ గౌడ సంఘం సభ్యులు శాలువాలతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు పల్లి శ్రీనివాస్‌గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ శేఖర్‌గౌడ్, నాయకులు ప్రదీప్‌గౌడ్, రాజేంద్రగౌడ్, భాస్కర్‌గౌడ్, రాజేశ్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, నరేందర్‌గౌడ్, సత్తయ్య, ఎనుగందుల శ్రీనివాస్‌గౌడ్, ప్రణయ్‌గౌడ్, పొన్నం శ్రీనివాస్‌గౌడ్, రమేశ్, చిన్నయ్యగౌడ్ పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న గౌడ సంఘం సభ్యులు